A1TV NEWS

నేటి ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

APTEL 2023/16425

విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)
సెల్: 8121133006
9494220260
ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 182 శనివారం 03 ఫిబ్రవరి 2024 పేజీలు 4. వేల :4 /

# ప్రత్యేక హోదా పేరు చెప్పి ప్రజలను మోసం చేసింది నిజం కాదా.?

ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ ఫిబ్రవరి 02:
ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదాపై రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల నేడు ఢిల్లీలోని ఏపీ భవన్ వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ..ప్రత్యేకహోదాపై నాడు సీఎంగా ఉన్న చంద్రబాబు, విపక్షనేతగా ఉన్న జగన్ ఏమని అన్నారో, వారి ప్రసంగాల తాలూకు క్లిప్పింగ్స్ ను అందరికీ వినిపించారు. హోదా ఐదేళ్లు కాదు, పదేళ్లు ఇవ్వాలని చంద్రబాబు పేర్కొనగా, 25కి 25 ఎంపీలను గెలిపిస్తే హోదా ఎలా ఇవ్వరో చూస్తామని జగన్ ఆవేశంగా ప్రసంగించడం ఆ క్లిప్పింగ్స్ లో ఉంది. అనంతరం షర్మిల తన ప్రసంగం కొనసాగించారు. 'రాష్ట్ర విభజన తర్వాత మొదట ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు అయినా, ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న జగనన్న అయినా%ా% ప్రత్యేకహోదాపై మీరిచ్చిన మాట తప్పితే ఏపీ ప్రజలకు ద్రోహం చేసినట్టా, కాదా? దీనికి మీరిద్దరూ సమాధానం చెప్పాలి. ఇవాళ బిజెపి ఆంధ్ర రాష్ట్రాన్ని మరీ హీనంగా చూస్తోంది. ఏపీ ప్రజలను కనీసం మనుషుల్లా కాకుండా, పురుగుల్లా చూస్తున్నప్పటికీ రాష్ట్రంలోని 25 మంది ఎంపీలు బిజెపికి గులాంగిరీ చేస్తున్నారు. ఆంధ్ర రాష్ట్రాన్ని మోడీకి బానిసగా మార్చేశారు. బిజెపి మనకు ఏమైనా మేలు చేసి ఉంటే, మీరు ఆ పార్టీకి గులాంగిరీ చేసినా ప్రజలు ఏమీ అనుకునేవారు కాదు.

మనకు పోలవరం అవసరంలేదా? రాజధాని అవసరంలేదా? పోలవరం ఇవ్వకపోయినా, రాజధాని ఇవ్వకపోయినా మీరెందుకు బానిసలుగా ఉంటున్నారు? ప్రత్యేక హోదా అనేది సంజీవని వంటిదని ఈ నాయకులే చెప్పారు. ప్రత్యేకహోదా కోసం పెద్ద పెద్ద ఉద్యమాలు చేశారు, పెద్ద పెద్ద దీక్షలు చేశారు, ఒక్కొక్కరు పెద్ద పెద్ద మీటింగులు పెట్టారు. ప్రత్యేక హోదా వల్ల ఎంత అభివృద్ధి జరుగుతుందో ఈ నాయకులకు తెలియక కాదు. వీళ్లకు బాగా తెలుసు. ప్రత్యేక హోదా వల్ల ఉత్తరాఖండ్ లో 2 వేల పరిశ్రమలు వచ్చాయి. హిమాచల్ ప్రదేశ్ లో 10 వేల పరిశ్రమలు వచ్చాయి. పరిశ్రమలు రావడం వల్ల మౌలిక వసతుల కల్పన పెరుగుతుంది, మన బిడ్డలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి.
కానీ ఇవాళ ఎంపీలందరూ ప్రత్యేక హోదా ఊసే లేకుండా ప్రతి అంశంలోనూ బిజెపికే ఎందుకు మద్దతు ఇస్తున్నారో, మీ మధ్య ఉన్న ఒప్పందం ఏమిటో, ఎందుకు బిజెపికి ఇంతగా అమ్ముడుపోయారో, బిజెపికి ఎందుకింత బానిసలుగా తయారయ్యారో ప్రజలకు సమాధానం చెప్పాలి. చంద్రబాబుకు ఐదేళ్లు అధికారం ఇచ్చారు, జగనన్నకు ఐదేళ్లు అధికారం ఇచ్చారు. ఇక మీరు అధికారంలో ఉన్నప్పుడు కూడా నిలదీయకపోతే%ా% ప్రత్యేక హోదా, పోలవరం, రాజధాని, కడప స్టీల్ ప్లాంట్,



పోర్టు తెచ్చుకోకపోతే%ా% ఇంకెప్పుడు అడుగుతారు? దీనికి సమాధానం చెప్పాలి.
25 మంది ఎంపీలు ఉన్నారు%ా% ఒక్కసారైనా మూకుమ్మడి రాజీనామాలు చేసుంటే మనకు ప్రత్యేక హోదా వచ్చేది కాదా? ఒక్కసారైనా నిజమైన ఉద్యమం చేశారా? ప్రజల కోసం కొట్లాడాలి అని ఒక్కసారైనా అనుకున్నారా? మోదీని కనీసం ప్రశ్నించారా? ఆ దమ్ము కూడా మీకు లేకపోయింది. ఇవాళ మోదీ రాష్ట్రాన్ని అతి హీనంగా చూస్తున్నారు. రూ.46 లక్షల కోట్ల బడ్జెట్ ప్రకటించారు%ా% అందులో మోడీ ఏపీకి ఏం కేటాయించారు? రాష్ట్రానికి మోడీ ఏం చేయనప్పుడు ఆయనకు మీరు ఎందుకు గులాంగిరీ చేస్తున్నారో చెప్పాలి' అంటూ షర్మిల నిప్పులు చెరిగారు.



# సీఎం జగన్ సమక్షంలో వైసిపిలో చేరిన టిడిపి నేత

అమరావతి,ఫిబ్రవరి2(ఆర్ఎన్ఎ): ఎన్నికల వేళ టీడీపీకి మరో షాక్ తగిలింది. చంద్రబాబు విధానాలు నచ్చకపోవడంతో వైఎస్సార్‌సీపీలోకి టీడీపీ నేతలు క్యూ కడుతున్నారు. తాజాగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో టీడీపీ నేత, విజయవాడ మాజీ డిప్యూటీ మేయర్ గోగుల వెంకట రమణ వైఎస్సార్‌సీపీలోకి చేరారు. ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సీఎం జగన్ ఆహ్వానించారు. గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, విజయవాడ ఎంపీ కేశినేని నాని హాజరయ్యారు. ఇప్పటికే విజయవాడ ఎంపీ కేశినేని నాని, ఆయన కుమార్తె కేశినేని శ్వేత టీడీపీకి గుడ్ బై చెప్పిన సంగతి తెలిసిందే. ఇటీవల సీఎం జగన్ సమక్షంలో వారు వైఎస్సార్‌సీపీలో చేరారు. తిరువూరుకు చెందిన టీడీపీ మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాస్ కూడా కేశినేని బాటలోనే సాగారు. తాజాగా విజయవాడకే చెందిన మరో సీనియర్ నేత వెంకట రమణ రావు టీడీపీని వీడి.. సీఎం జగన్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి చేరారు.

# కండువా కాంగ్రెస్‌ది. స్క్రిప్ట్ చంద్రబాబుది

**- షర్మిలపై విమర్శలు చేసిన మంత్రి రోజా**



తిరుపతి,ఫిబ్రవరి2
టీడీపీ అధినేత చంద్రబాబు, ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిలపై మంత్రి ఆర్కే రోజా సీరియస్ కామెంట్స్ చేశారు. కుటుంబాలను చీల్చడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. షర్మిల మెడలో కండువా కాంగ్రెస్ పార్టీది.. ఆమె చదివే స్క్రిప్ట్ మాత్రం చంద్రబాబుది అని ఎద్దేవా చేశారు. మంత్రి రోజా మీడియాతో మాట్లాడుతూ.. మూడుసార్లు సీఎంగా చేస్తే మేనిఫెస్టోలో పెట్టినవి అమలు చేశాను అని చెప్పే ధైర్యం చంద్రబాబుకు లేదు. మళ్లీ అవకాశం ఇవ్వండి అని సిగ్గులేకుండా అడుగుతున్నారు. కుటుంబాలను చీల్చడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య. నాడు ఎన్టీఆర్ కుటుంబంతో ప్రారంభమై నేడు వైఎస్సార్ కుటుంబం వరకు వచ్చాడు. ఇలాంటి అవకాశం ఇచ్చిన షర్మిలది తప్పు. వైఎస్సార్ కుటుంబం మాట ఇస్తే నిలబడతారు అనే నమ్మకం ప్రజల్లో ఉంది. వైఎస్సార్ ఆత్మ క్షోభించే విధంగా షర్మిల వ్యవహరిస్తున్నారు. షర్మిల మెడలో కండువా కాంగ్రెస్ పార్టీది.. ఆమె చదివే స్క్రిప్ట్ మాత్రం చంద్రబాబుది. ఎన్నికల్లో పోటీ చేసేందుకు చంద్రబాబుకు అభ్యర్థులు కూడా దొరకడం లేదు. వైఎస్సార్‌పార్టీ నుంచి తరిమేసిన నాయకులను అభ్యర్థులుగా పెట్టుకునే పరిస్థితికి దిగజాగారు. తెలంగాణ అని పార్టీ పెట్టి, అక్కడ కాంగ్రెస్, టీడీపీ, జనసేన గురించి ఏం చేశారో ప్రజలు గమనించారు. ఇప్పుడు ఆంధ్రాలో అబద్దాలు మొదలు పెట్టారు. ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారు' అని అన్నారు. ఇదే సమయంలో నగరి నియోజకవర్గంలో అభివృద్ధి జరగలేదు అంటున్న నాయకులు, ఎల్లో మీడియా తప్పుడు ప్రచారంపై మంత్రి రోజా కౌంటర్ ఇచ్చారు. నగరి నియోజకవర్గంలో అభివృద్ధి వచ్చి చూస్తే కళ్ళకు కనిపిస్తుంది అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు

# వైసీపీ ఆరో జాబితా విడుదల.

ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 02:
వైనాట్ 175 అంటున్న అధికార పార్టీ వైఎస్సార్ సీపీ ఇదివరకే 5 జాబితాలు విడుదల చేయగా.. తాజాగా 6వ జాబితా విడుదల చేసింది. 6 అసెంబ్లీ స్థానాలు, 4 పార్లమెంట్ స్థానాలకు ఇంఛార్జ్ పేర్లతో శుక్రవారం మరో జాబితా విడుదల చేసింది వైసీపీ.

లోక్సభ స్థానాలకు ఇంఛార్జీలు..
- రాజమహేంద్రవరం - గూడూరి శ్రీనివాస్
- నర్సాపురం - అడ్వకేట్ గూడూరి ఉమాబాల
- గుంటూరు - ఉమ్మారెడ్డి వెంకటరమణ
- చిత్తూరు (ఎస్సీ) - ఎన్.రెడ్డప్ప

అసెంబ్లీ స్థానాలకు ఇంఛార్జీలు
- మైలవరం - సర్నాల తిరుపతిరావు యాదవ్
- మార్కాపురం - అన్నా రాంబాబు
- గిద్దలూరు - కె. నాగార్జున రెడ్డి
- నెల్లూరు సిటీ - ఎండీ. ఖలీల్ (డిప్యూటీ మేయర్)
- జీడీ. నెల్లూరు - కె.నారాయణస్వామి
- ఎమ్మిగనూరు - బుట్టా రేణుక

జగన్ నినాదం వైనాట్ 175..
అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని స్థానాల్లోనూ విజయం సాధించి ప్రభంజనం సృష్టించాలని వైసీపీ అధినేత వైఎస్ జగన్ భావిస్తున్నారు. ఆ విధంగా ప్రయత్నిస్తేనే భారీ స్థానాల్లో ఫ్యాన్ పార్టీ విజయం సాధిస్తుందని వ్యూహాలు రచిస్తున్నారు. వైనాట్ 175 అంటూ వీలున్నచోటల్లా రాష్ట్ర మంత్రులు, వైసీపీ నేతలు చెబుతూనే ఉన్నారు. ఎన్నికలకు కొన్ని నెలల ముందు నుంచే సిద్ధంగా ఉన్న వైసీపీ అధినేత జగన్ సామాజిక సమీకరణాలను పరిగణనలోకి తీసుకుని ఇంఛార్జ్‌ను ప్రకటిస్తున్నారు. ఇదివరకే 5 జాబితాలు ప్రకటించగా, శుక్రవారం రాత్రి 6వ జాబితా విడుదల చేశారు.

జాబితాల వారీగా ఎంత మందికి ఛాన్స్ ఇచ్చారంటే...
ఇంఛార్జ్ తొలి జాబితాలో 11 అసెంబ్లీ స్థానాలకు కొత్త ఇంఛార్జిలను జగన్ నిర్ణయించారు. రెండో జాబితాలో మరో 27



స్థానాలకు (మూడు ఎంపీ, 24 అసెంబ్లీ), మూడో జాబితాలో 21 స్థానాలకు (ఆరు ఎంపీ, 15 అసెంబ్లీ), నాలుగో లిస్టులో ఎనిమిది స్థానాలకు (ఒక ఎంపీ, ఎనిమిది అసెంబ్లీ) ఇంఛార్జీలను ప్రకటించారు. ఇటీవల విడుదల చేసిన ఐదో జాబితాలో ఏడు స్థానాలకు (3 అసెంబ్లీ, 4 ఎంపీ) కొత్త ఇంఛార్జిలను నియమించారు. 6వ జాబితాలో నాలుగు పార్లమెంట్, ఆరు అసెంబ్లీ స్థానాలకు ఇంఛార్జిలను ప్రకటిస్తూ వైసీపీ జాబితా విడుదల చేసింది.

# కడప ఎంపీ స్వతంత్ర అభ్యర్థిగా కొత్త వ్యూహం..!

ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 02:
ఎన్నికల వేళ కొత్త లెక్కలు తెర మీదకు వస్తున్నాయి. సీఎం జగన్ లక్ష్యంగా పొత్తులు, కొత్త ఎత్తులు సిద్దం అవుతున్నాయి. పీసీసీ చీఫ్ గా షర్మిల బాధ్యతలు చేపట్టిన తరువాత దూకుడుగా వ్యవహరిస్తున్నారు. టీడీపీ, జనసేన పొత్తులో తమ అభ్యర్దుల ఖరారు పైన ఫోకస్ చేసాయి. బీజేపీ వైఖరి పైన స్పష్టత రావటం లేదు. ఇదే సమయంలో కడప, పులివెందులలో కాంగ్రెస్ నుంచి పోటీ..అభ్యర్దుల ఎంపిక ఆసక్తి కరంగా మారుతోంది. కీలక నిర్ణయాల దిశగా అడుగులు పడుతున్నాయి.
పీసీసీ చీఫ్ గా షర్మిల వచ్చే ఎన్నికల్లో ఎక్కడ పోటీ చేస్తారనేది ఇప్పుడు కడపలో చర్చగా మారింది. కడప పార్లమెంట్, పులివెందుల స్థానాల వైపు షర్మిల చూస్తున్నారనే ప్రచారం సాగుతోంది. పులివెందుల నుంచి వైసీపీ అభ్యర్దిగా జగన్ మరోసారి పోటీ చేయటం ఖాయం. అదే విధంగా ఎంపీ అభ్యర్దిగా వైఎస్ అవినాశ్ రెడ్డి తిరిగి పోటీ చేస్తారని చెబుతున్నారు. దీంతో వైసీపీ నుంచి అభ్యర్దుల విషయంలో అధికారికంగా నిర్ణయం వెలువడిన తరువాత కాంగ్రెస్, టీడీపీ తమ అభ్యర్దులను ఖరారు చేయాలని భావిస్తున్నాయి. కొంత కాలంగా వివేకా కుమార్తె సునీత కాంగ్రెస్ లో చేరుతారనే ప్రచారం ఉంది. తాజాగా ఇడుపుల పాయలో షర్మిలతో భేటీ సమయంలో సునీత తాను పార్టీలో చేరటం లేదని క్లారిటీ ఇచ్చినట్లు సమాచారం.
పోటీ చేసేదెవరు : ఇటు టీడీపీ మిగిలిన ఎంపీ స్థానాలకు దాదాపు అభ్యర్దులను సిద్దం చేసింది. కడప విషయంలో మాత్రం వైసీపీ, కాంగ్రెస్ నిర్ణయం తరువాతనే తమ అభ్యర్దిని ఫైనల్ చేయాలని భావిస్తున్నారు. అయితే, తాజాగా ఒక కీలక ప్రతిపాదన తెర మీదకు వచ్చినట్లు తెలుస్తోంది. కడప ఎంపీగా వైఎస్ వివేకా సతీమణి సౌభాగ్యమ్మ పార్టీలతో సంబంధం లేకుండా స్వతంత్ర అభ్యర్దిగా బరిలో నిలిచేలా కొత్త వ్యూహం సిద్దం చేస్తున్నట్లు సమాచారం. వివేకా కుటుంబానికి మద్దతుగా నిలుస్తామనే నినాదంతో టీడీపీ, కాంగ్రెస్ నుంచి అభ్యర్దులను నిలబెట్టకుండా అక్కడ సౌభాగ్యమ్మ పోటీలో ఉంటే మద్దతు ఇచ్చేలా కొత్త ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నట్లు జిల్లాలో చర్చ సాగుతోంది. దీని ద్వారా ముఖ్యమంత్రి జగన్, ఎంపీ అవినాష్ ను టార్గెట్ చేయటం లక్ష్యంగా కనిపిస్తోంది.
ఇదే సమయంలో వైసీపీలోనూ కడప జిల్లాలోని అసెంబ్లీ అభ్యర్దుల విషయంలో మార్పులు ఉండే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. జమ్మలమడుగు, కమలాపురం, కడప అసెంబ్లీ స్థానాల్లోనూ మార్పులు ఉంటాయని పార్టీ నేతలు భావిస్తున్నారు. కడప కేంద్రంగా సీఎం జగన్ ను రాజకీయంగా ఇరకాటంలో పెట్టే విధంగా ప్రస్తుత పరిణామాలను తమకు అనుకూలంగా మలచుకొనేందుకు కాంగ్రెస్ , టీడీపీ వ్యూహ రచన చేస్తున్నాయి. దీంతో, ఎన్నికల సమయంలో కడపలో చోటు చేసుకొనే రాజకీయం పైన ఆసక్తి నెలకొంది.





# కుంభాభిషేకం చేస్తామని.. అదరగొట్టారు.. ఊదరగొట్టారు చివరకు ఉసురుమనిపించారు.

ఆంధ్ర ప్రగతి మహానంది ఫిబ్రవరి 02:
శైవ క్షేత్రాల్లో ఒకటైన మహానంది క్షేత్రంలో కుంబాభిషేకం చేస్తామని... అదరగొట్టారు.. ఊదరగొట్టారు.. చివరకు ఊసురు అనిపించారు అని భక్తుల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మహానంది క్షేత్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంతోపాటు ఆధ్యాత్మికత ,భక్తి భావన ఉట్టిపడేలా చర్యలు తీసుకుంటామని ప్రస్తుత పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవంలో ప్రకటించి భక్తుల మన్ననలు పొందాలని తహతలాడారు. ఇందులో భాగంగానే మహానంది క్షేత్ర ప్రధాన ఆలయ పై భాగాన దెబ్బతిన్నటువంటి కలశ స్థానంలో పీఠాధిపతుల చేత పునః ప్రాణ ప్రతిష్ట చేస్తామని పాలక మండలి ఏర్పడిన అనంతరం తీర్మానాలు కూడా చేశారు. దీంతోపాటు ఆలయం ముందు బాగానే ఉన్నా నంది సర్కిల్ యందు ఏర్పాటుచేసిన నంది విగ్రహానికి కూడా ప్రాణ ప్రతిష్ట చేస్తామని మీడియా ముందు ఎన్నోసార్లు పాలకమండలి మరియు ఆలయ అధికారులు ప్రకటించి భక్తులకు, స్థానికులకు ఆశలు కల్పించారు . ఇవన్నీ సక్రమంగా సాగాలని ఆశించి భక్తి భావనతో పీఠాధిపతుల అనుమతులు ఆశీస్సుల కోసం అనంతపురానికి విచ్చేసిన ఒక పీఠాధిపతిని పాలకమండలి మరియు క్షేత్ర అధికారి, వేద పండితులు మరియు క్షేత్రంలోని నిత్య అన్నదాన ప్రసాద కార్యక్రమానికి కూరగాయలు నిరంతరం వితరణ చేస్తున్న మార్కెట్ ప్రసాద్ తదితరులు 2023వ సంవత్సరం కలిశారు. మహానంది క్షేత్రంలోని ప్రధాన ఆలయంలో కలశం దెబ్బతిన్నదని దానిని మరల కుంభాభిషేకం, ప్రాణ ప్రతిష్ట నిర్వహించడానికి తమరు మహానంది క్షేత్రానికి రావాలని కుంభాభిషేకం మరియు ప్రాణ ప్రతిష్ట తదితర దైవ కార్యక్రమాలు నిర్వహించడానికి దైవాంశ సంభూతులైన తమరు ఒక తేదీని ప్రకటించి ఆ కార్యక్రమం సవ్యంగా జరిగేలా ఉండేందుకు గాను తమ ఆశీస్సుల కోసం వచ్చామని విన్నవించారు. అందుకు పీఠాధిపతి ఒక తేదీని ఖరారు చేసి తప్పక హాజరవుతామని తమకు మరో మారు సమాచారం ఇవ్వాలని సూచించినట్లు తెలిసింది. అంతా సౌవ్యంగా సాగిపోతుందన్న తరుణంలో పాలకమండలి మరియు అధికారులు మధ్య వర్గ విభేదాలు తలెత్తినట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. దీనిపై ఒకటి రెండు సార్లు మీడియా ప్రశ్నించగా కలశ స్థాపనకు 50 నుండి 60 లక్షల రూపాయలు ఖర్చు అవుతాయని దాతలు ముందుకు రావడంలేదని దాతల కోసం వెతుకుతున్నామని త్వరలో కుంభాభిషేకం, ప్రాణ ప్రతిష్ట పూర్తి చేస్తామని ప్రకటించారు. పాలకమండలి పదవి నేటితో ముగియనుండడంతో పాటు ఆలయ అధికారి కూడా త్వరలో డిప్యూటేషన్ కాలం పూర్తయి మాతృ సంస్థకు బదిలీ కానున్నట్లు తెలుస్తుంది. 2019 సంవత్సరానికి ముందు అప్పట్లో రెవెన్యూ డిపార్ట్మెంట్ నుండి ఆర్డిఓ కేడర్లో డిప్యూటేషన్ పై మహానంది దేవస్థానం ఈవోగా పనిచేసిన శంకర వరప్రసాద్, అప్పటి చైర్మన్ కుంభాభిషేకం, కలశ ప్రాణ ప్రతిష్ట చేయడానికి ఏర్పాట్లు చేశారు. కలశాన్ని కూడా తయారు చేయించి మహానంది క్షేత్రానికి తీసుకొని వచ్చారు. కోవిడ్ మరియు అనివార్య కారణాలవల్ల వాయిదా పడింది. అనంతరం చోటు చేసుకున్న కొన్ని పరిణామాలతో పదవి బాధ్యతలు చేపట్టిన పాలకమండలి మరియు అధికారులు ఆర్భాటంగా ప్రకటించి అట్టకెక్కించడం వారి పనితీరుకు నిదర్శనమని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. కేవలం ఆలయ అధికారి నెత్తిపైనే దాతల భారం వేస్తున్నారు అనే ప్రచారం జరుగుతున్నట్లు తెలుస్తుంది. అప్పట్లో తయారు చేయించిన కలశానికి బంగారు తాపడం



చేయడానికి కూడా అప్పట్లో ఒక దాత ముందుకు వచ్చినట్లు సమాచారం. ప్రస్తుతం కుంభాభిషేకానికి పీఠాధిపతుల అనుమతి ఉన్న దాతలు రాలేదని సాకు, మండలి మరియు అధికారుల మధ్య వర్గ విభేదాలు కారణమనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గత ఏడాది వర్షాలు సరిగా కురువకపోవడంతో మహానంది క్షేత్రంలో సహస్ర ఘట్టాభిషేకం నిర్వహిస్తామని ప్రకటించిన ఈ కార్యక్రమానికి దాతలు ముందుకు రావడంలేదని చేతులు ఎత్తివేయడం వివాదాస్పదంగా మారినట్లు తెలుస్తుంది

# పెండింగ్ క్లెయిమ్‌లను త్వరితగతిన పరిష్కరిస్తాం.

**-చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ముఖేశ్‌కుమార్ మీనాకు వివరించిన జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఫిబ్రవరి 02:
భారత ఎన్నికల సంఘం సూచించిన తాజా ఆదేశాలను పరిగణలోనికి తీసుకొని పెండింగ్ క్లెయిమ్ లను త్వరితగతిన పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ముఖేశ్‌కుమార్ మీనాకు నివేదించారు.
శుక్రవారం ఎలక్షన్ కమిషన్ కార్యాలయం నుండి రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ ఎన్నికల సన్నద్ధత, ఎలక్టోరల్ రోల్ ఫార్మ్ 6,7,8 ల పెండింగ్, పోలింగ్ కేంద్రాల సదుపాయాలు, భద్రత, వెబ్ కాస్టింగ్, సీసీ కెమెరాల ఏర్పాటు, కౌంటింగ్ సెంటర్లు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హల్ నుండి జిల్లా కలెక్టర్ డా కె.శ్రీనివాసులుతో పాటు జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, అన్ని నియోజకవర్గాల ఈఆర్ఓలు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా కె.శ్రీనివాసులు మాట్లాడుతూ తుది ఓటర్ల జాబితా జనవరి 22వ తేదీ ప్రచురణకు ముందు ఫారం - 6, 7, 8 లకు సంబంధించి 17,500 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, జనవరి 23 నుంచి ఇప్పటివరకు 8991 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని వీటన్నింటినీ ఇంటింటి వెరిఫికేషన్ చేయించి జాబితాలో పొందు పరుస్తామన్నారు. 18-19 సంవత్సరాల యువ ఓటర్లు 21,738 మంది ఉన్నారని కళాశాలలు, విద్యాసంస్థలలో ఓటర్ నమోదు స్పెషల్ కాంపెయిన్ లు నిర్వహించి నమోదుకు చర్యలు తీసుకుంటామన్నారు. డోన్ లో 7 పోలింగ్ స్టేషనులకు ర్యాంపులు, నందికొట్కూరులో ఐదు పోలింగ్ స్టేషన్లకు టాయిలెట్ల ఇబ్బంది ఉందని త్వరితగతిన పూర్తి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వివరించారు. శ్రీశైలంలో ఆర్ఓ, నంద్యాలలో ఈఆర్ఓ, గడివేముల పాములపాడు, అవుకు, నంద్యాల రూరల్ లో ఏఈఆర్ఓ పోస్టులు ఖాళీగా ఉన్నాయని రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు వివరించారు. అంతకుముందు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ జిల్లాలో స్వీకరించిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలన పూర్తి చేసి అందిన అన్ని ఫామ్ లను తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. తప్పులు లేని స్వచ్ఛమైన ఓటరు జాబితాకు కృషి చేయాలని, ఎన్నికల నిర్వహణకు సంబంధించి కమిషన్ జారీ చేసిన తాజా




నిబంధనలు, మార్గదర్శకాలు, రిటర్నింగ్ అధికారుల హ్యాండ్ బుక్, చెక్ లిస్టు తదితరాలపై క్షుణ్ణంగా అవగాహన కలిగించుకోవాలని కలెక్టర్లకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ డా కె.శ్రీనివాసులు మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో పేర్లు తొలగింపుకు సంబంధించిన నివేదిక ప్రతిపాదనలు కలెక్టరేట్ కు పంపి ఆమోదం పొందిన తర్వాతనే జాబితాలో తొలగించాలని ఈఆర్వో, ఏఈఆర్ఓ లను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆత్మకూరు, డోన్ ఆర్డీవోలు దాసు, వెంకటరెడ్డి, నియోజకవర్గాల ఈఆర్వోలు, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తుగ్గలి మండలం ఉప్పర్లపల్లి గ్రామంలో సమస్యలు పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు...

పత్తికొండ దఫిబ్రవరి..2
కర్నూలు జిల్లా తుగ్గలి మండలం ఉప్పర్లపల్లి గ్రామములో సమస్యలను పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఎదుట నిరాహార దీక్షలు శు క్రవారం చేపట్టారు. ఈ దీక్షకు గ్రామస్తులతో పాటు, వివిధ ప్రజా సంఘాలు మద్దతును పలకాయి.
ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన దీక్ష కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు, సిఐటియు మండల అధ్యక్షులు రంగస్వామి, రైతు సంఘం నాయకులు కొండారెడ్డి, రంగరాజు మాట్లాడుతూ ఉప్పర్లపల్లి గ్రామంలో ప్రజలు వివిధ సమస్యలతో సతమతమవుతున్నారని, అటు అధికారులు,ఇటు గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడంతో గ్రామంలో సమస్యలు తీవ్ర రూపం దాల్చాయన్నారు. గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని, పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి, మురికి కాలువలను క్లీన్ చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, ఉప్పర్లపల్లి నుండి జొన్నగిరి మెయిన్ రోడ్డు దగ్గర ఉన్న గుంతలను పూడ్చి కల్వర్టు నిర్మించాలని, స్మశానం వాటిక దగ్గర రెండు చెక్ డ్యామ్ నిర్మించాలని, దానికి విస్తీర్ణత కూడా చూపించాలని, ఎస్సీ కాలనీ నుండి చెరువు తండా, బేతపల్లి రోడ్డు కిరువైపులా చెట్లను తక్షణమే తొలగించాలని, ప్రభుత్వము మంజూరు చేసిన సచివాలయము రైతు భరోసా,భవనాల నిర్మానాలని తక్షణమే చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకపోతే దీక్షను ఇలాగే కొనసాగిస్తామని వారు తెలిపారు. ఇప్పటికే పలుసార్లు అధికారులకు తెలిపినప్పటికీ వారు పట్టించుకోవడంలేదని అటువంటి అధికారులపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం మాత్రం ప్రతి గ్రామంలో సమస్యలను పరిష్కరించాలని ఒక ప్రక్క చెబుతున్నప్పటికీ, ఇక్కడ అధికారులు మాత్రము ఉప్పర్లపల్లి గ్రామంలో సమస్యలను పరిష్కరించ క పోవడం



విచారకరమన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షులు నాగార్జున, బంజారా సంఘం నాయకులు నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం జిల్లా అధ్యక్షులు రాజు నాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు.



**శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానమునకు విచ్చేసిన సినీ నటుడు సత్య ప్రకాష్.**

ఆంధ్ర ప్రగతి శ్రీకాళహస్తి ఫిబ్రవరి 02:
దక్షిణ కైలాసమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానమునకు సినీ నటుడు సత్య ప్రకాష్ కుటుంబ సమేతంగా స్వామి అమ్మవార్ల దర్శనార్థం విచ్చేశారు. వీరికి దక్షిణం గాలిగోపురం వద్ద శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మరియు స్వాగతం పలికారు స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనాలు ఏర్పాటు చేశారు అనంతరం దక్షిణామూర్తి వద్ద వారికి శేష వస్త్రాలతో సత్కరించి స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు వేద పండితులు మరియు మురళి ప్రసాద్ రాజా సూరి తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆదేశాలను తు.చ తప్పక పాటించి అమలు పరుస్తాం.

**-సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం.**

**-జిల్లా కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఫిబ్రవరి 02:
ప్రభుత్వ ఆదేశాలను తు.చ తప్పక పాటించి అన్ని సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి సుపరిపాలన అందించడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ గా డా.కె. శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు పరిచే పథకాలు మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి సుపరిపాలన అందించడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తామన్నారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎన్నికలను స్వేచ్ఛగా మరియు నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సిబ్బంది అందరినీ కలుపుకొని సమన్వయంతో విజయవంతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లా అభివృద్ధికి ప్రజలు, ప్రజాప్రతినిధులు సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు. అనంతరం కలెక్టర్ ఛాంబర్ లో ప్రథమనందీశ్వరాలయ అర్చకులతో వేదమంత్రాలతో ఆశీర్వాదం తీసుకున్నారు. అంతకుముందు నూతన జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు కి జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ పుల్లయ్య పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు జిల్లా కలెక్టర్ కు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.ం

# శ్రీశైలం నియోజకవర్గ జిల్లాస్థాయి కోకో ఆటగాళ్లపై వివక్షత.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 02:
రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నేడు నంద్యాల పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల నందు శ్రీశైలం నియోజకవర్గం మరియు నందికొట్కూరు నియోజకవర్గానికి ఫైనల్ మ్యాచ్ జరగాల్సి ఉండగా డి ఎస్ డి ఓ ఎం ఎన్ వి రాజు అనవసర రాద్ధాంతం చేస్తూ రాజకీయ ఒత్తిళ్లకు లొంగి క్రీడాకారులను ఇబ్బంది పెడుతూ శ్రీశైల నియోజకవర్గానికి చెందిన ఆటగాలను మ్యాచ్ జరగకుండా నిలిపివేసి నందికొట్కూరు టీం కి విన్నింగ్ ఇస్తున్నామంటూ తేల్చి చెప్పడం జరిగింది. ఆట ఆడకుండానే ఎలా విన్నింగ్ ఇస్తారని శ్రీశైలం టీం అడగడంతో నాకు పైనుంచి ఒత్తిళ్లు ఉన్నాయి నేనేమి చేయలేను అంటూ అక్కడ ఉన్న ఇన్చార్జి రాజు వెళ్లిపోవడం జరిగింది. క్రీడాకారులు న్యాయం చేయాలంటూ మీడియా ముందర వాపోయారు. రాజకీయాల వల్ల మా జీవితాలను నాశనం చేస్తున్న కొందరు నాయకులు దయచేసి ఇప్పటికైనా మా క్రీడను గుర్తించి మమ్మల్ని ప్రోత్సహించే విధంగా ఫైనల్ మ్యాచ్ నిర్వహించాలని అధికారులను వేడుకున్నారు.

# అటవీ మాంసం స్వాధీనం..

**-ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు.**



ఆంధ్ర ప్రగతి మహానంది ఫిబ్రవరి 02:
అడవి జంతువులకు సంబంధించిన మాంసాన్ని స్వాధీనం .. ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు అటవీ శాఖ వర్గాలు పేర్కొన్నాయి. మండలంలోని గోపవరం గ్రామ సమీపంలోని మొక్కజొన్న పంటను అటవీ జంతువుల నుండి రక్షణ కోసం పంట పొలం చుట్టూ వైర్ ను అమర్చి దానికి అనధికారికంగా విద్యుత్తు సరఫరా చేయడంతో అటుగా వచ్చిన అటవీ జంతువు లు విద్యుత్ తగిలి చనిపోయినట్లు తెలుస్తుంది. చనిపోయిన అటవీ జంతువుల మాంసాన్ని గుర్తించి మాంసాన్ని ముక్కలుగా తయారుచేసి కొంత భాగాన్ని వంట తయారీకి మరికొంత విక్రయానికి వినియోగిస్తున్న సమయంలో అటవీ శాఖ దాడులు చేసి గోపవరం గ్రామానికి చెందిన ఇద్దరిని అదుపులోనికి విచారించి కేసు నమోదు చేసినట్లు అటవీ శాఖ వర్గాలు పేర్కొన్నాయి.



# గుండెపోటుతో కార్యకర్త మృతి..

**పాడే మోసిన నంద్యాల నియోజకవర్గం బిజెపి కన్వీనర్ అభిరుచి మధు.**

ఆంధ్రప్రగతి నంద్యాల ఫిబ్రవరి 02:

బిజేపి సీనియర్ నాయకుడు హనుమంత రెడ్డి గుండెపోటుతో మరణించడంతో పాడే అభిరుచి మధు మోశారు. గొస్పాడు మండలం ఎస్ కూలురు గ్రామానికి చెందిన హనుమంతు రెడ్డి గుండెపోటుతో మరణించారు.విషయం తెలుసుకున్న అభిరుచి మధు అక్కడికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించి ,ధైర్యం చెప్పి ఓదార్చారు.కార్యక్రమంలో బిజేపి కార్య కర్త పాడెను చివరివరకు మాజీ కార్యకర్తపై వున్న అభిమానాన్ని చాటుకున్నారు.నమ్ముకున్న వారి కోసం మొదటి నుంచి చివరివరకు తోడుగా ఉండే నాయకుడు అభిరుచి మధు అతిశయోక్తి లేదని నిరూపించారు.మంచి నాయకుడిని కోల్పోవడం బాధాకరం అన్నారు.

# శ్రీరామునికి హనుమంతుడిలా.. బిజెపి కి అండగా వుంటాం.

- బిజెపి లో చేరిన ఆర్యవైశ్యులు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 02:

శ్రీరామునికి హనుమంతుడి లా బిజెపి పార్టీకి మద్దతు ఇస్తున్నారని నంద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు పేర్కొన్నారు.నంద్యాల బిజెపి కార్యాలయంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కసేట్టీ చంద్రశేఖర్ అధ్వర్యంలో ఆర్యవైశ్యులు అభిరుచి మధు సమక్షంలో పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామునికి హనుమంతుడు ఎంత నమ్మకంగా వున్నారో బిజెపి పార్టీ పై నమ్మకంతో పార్టీలో చేరుతున్నారని అన్నారు.పార్టీలో దుద్దెల శంకర్,మేడం కార్తిక్,సుంకు రమేష్ మాట్లాడుతూ అయోధ్యలో రామమందిరం నిర్మించడానికి ప్రధాని మోడీ దోహదపడ్డారని అన్నారు.మోడీ చేస్తున్న పథకాలు ఆకర్షించి పార్టీలో చేరనున్నారు.కొవ్వూరు సుబ్రమణ్యం,సత్యనారాయణ, కూరకు భారత్, అక్షయ కుమార్,చిలమనూరు రవితేజ,గేలివి కిషోర్,లగిసెట్టీ నవీన్,మోహన్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్,కిసాన్ మోర్చ అధ్యక్షులు రామకృష్ణా రెడ్డి,ఉపెంద్రణత్ రెడ్డి,లక్ష్మి రెడ్డి , పసుపుల సాయి తదితరులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ కె. శ్రీనివాసులు.

**-హాస్టల్ వార్డెన్ కు షోకాజ్ నోటీస్ జారీ.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఫిబ్రవరి 02:

నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్ ను శుక్రవారం రాత్రి జిల్లా కలెక్టర్ డా.కె శ్రీనివాసులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన తొలి రోజే జిల్లా కలెక్టర్ బొమ్మల సత్రం ఏరియాలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర కాలేజ్ హాస్టల్ ను తనిఖీ చేశారు. వసతి గృహంలో కాలేజీ విద్యార్థులు మినహా అనధికారిక ఇతర వ్యక్తులు ఎవరైనా ఉన్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం అల్పాహారం, భోజన పదార్థాలు సమయానికి ఇస్తున్నారా లేదా అనే అంశాలపై ఆరాతీస్తూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ తనిఖీ సమయంలో వార్డెన్ హాస్టల్లో లేకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన వార్డెన్ వెంకటేశ్వర్లుకు షోకాజ్ నోటీస్ జారీ చేయాలని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిడిని చరవాణి ద్వారా కలెక్టర్ ఆదేశించారు.

# పల్లెకు పోదాం.. కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన అభిరుచి మధు.

-గ్రామ సమస్యల పరిష్కారంకోసం కార్యాచరణప్రణాళిక.

-కేంద్రప్రభుత్వ పథకాలు గ్రామ ప్రజల చెంతకు.





ఆంధ్రప్రగతి నంద్యాల ఫిబ్రవరి 02:

దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం నిర్వహిస్తున్న పల్లెకు పోదాం కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని నంద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు పేర్కొన్నారు.నంద్యాల నియోజకవర్గం గొస్పాడు గ్రామంలో బిజెపి పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పల్లెకు పోదాం శిక్షణలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్తంగా గావ్ చలో అభియాన్( పల్లెకు పోదాం) కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది అన్నారు.గ్రామ సమస్యలు పరిష్కారానికి కార్యాచరణ ఏర్పాటు చేసుకోవడానికి మంచి సమయం అన్నారు.పల్లె కు పోదాం కార్యక్రమం ద్వారా గ్రామ స్థాయి,పట్టణ కో కన్వీనర్ల కు వర్క్ షాప్ లపై దిశా నిర్దేశం చేశారు.గ్రామాలలో బూతు స్థాయి లో పార్టీ బలోపేతం కావడానికి కార్యాచరణ రూపొందించారు.పల్లెకు పోదాం ముఖ్య ఉద్దేశం గ్రామీణ ప్రాంతాల్లో కేంద్రప్రభుత్వం ఇస్తున్న పథకాలు ఇంటింటికీ వెళ్ళి ఎలా చెప్పాలి,వారికి అర్థం అయ్యేలా ఎలా చెప్పాలి అన్న విషయాన్ని విపులికరించారు.పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో బిజెపి పార్టీ విధి విధానాలు ప్రజల్లోకి చొచ్చుకొని పోయే విధంగా అడుగులు వేస్తున్నారు.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా కో కన్వీనర్ తాడి రామకృష్ణారెడ్డి, గోస్పాడు ఫోగ్రామ్ కన్వీనర్ సుబ్బారెడ్డి,నాగేంద్ర బాబు,, బిజెపి మండల కన్వీనర్ మదు గోపాల్,బాలమున్ని,నక్క నాగేష్,మౌలాలి,శ్రీనివాసులు నవీన్,నాగమద్దిలేటి, శీలన్న,పురుషోత్తం,ఉపెంద్రారెడ్డి,సాయి,సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలి.

**-వారికి ఉద్యోగ భద్రత కల్పించాలి.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 02:

జిల్లాలో గ్రామపంచాయతీలలో పని చేసే కార్మికులకు వేతనాలు పెంచాలని డిపిఎల్ఓ రాంబాబు కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు వి యేసురత్నం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి వి, బాల వెంకట్ సిఐటియు జిల్లా నాయకులు కే భాస్కర్ లు మాట్లాడుతూ.. అనేక సంవత్సరాలుగా పంచాయతీ కార్మికులు గ్రామంలో మురికి కాలువలు పరిశుభ్రం చేస్తూ ప్రజారోగ్యము పర్యావరణాన్ని కాపాడుతూ చాలీచాలని వేతనాలతో జీవిస్తున్నారు ప్రభుత్వాలు ఏప్పటికైనా వేతనాలు పెంచుతాయని ఆశతో పని చేస్తున్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడం లేదు గ్రామపంచాయతీ కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారు. 1999 సంవత్సరంలో ప్రభుత్వం జారీచేసిన జీవో ఎంఎస్ నెంబర్ 551 ప్రకారం గ్రామపంచాయతీ కార్మికులకు గుర్తింపు కార్డులు కనీస వేతనాలు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం అమలు చేయాలి కానీ జిల్లాలో ఎక్కడ అధికారులు అమలు చేయడం లేదు కనీసం గ్రామపంచాయతీలలో కార్మికులకు చీపురులు, బ్లౌజులు, చెప్పులు, డ్రెస్సు, నూనె వంటి సౌకర్యాలు కూడా కల్పించడం లేదు జగనన్న అధికారంలోకి వస్తే మా జీవితాలు మారుతాయని ఎంతో ఎదురు చూశారు. కానీ ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా గ్రామపంచాయతీ కార్మికుల జీవితాల్లో ఎలాంటి మార్పు లేదు కనీస వేతనం అమలు చేయడం లేదు ఉద్యోగ భద్రత లేదు చాలీచాలు వేతనాలతో పెరిగిన ధరలతో కుటుంబాలను పోషించుకోవడం పిల్లలను చదివించుకోవడం వైద్య ఖర్చులు పెనుబారంగా మారాయి 20, 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వము పర్మనెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించి కల్పించాలి అన్నారు. తరతరాలుగా గ్రామపంచాయతీ కార్మికులు శ్రమ దోపిడికి గురవుతున్నారు. రాష్ట్రమంతా ఒకటే విధమైన విధులు నిర్వహిస్తున్న వేతనాలు మాత్రం ఒకే రకంగా లేవు



ప్రభుత్వము గ్రామపంచాయతీ కార్మికుల్లో అర్హులైన వారందరినీ పర్మినెంట్ చేయాలి కార్మికులు వేతనాలు పెంచమని అడిగితే ఉద్యోగాలు చాలించుకొండి అని బెదిరిస్తున్నారు. ప్రభుత్వాలు ఇప్పటికైనా గ్రామపంచాయతీ కార్మికుల ఉద్యోగాలు రక్షించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ప్రతాపు శ్రీ రాములు నాగేంద్ర దినేష్ లక్ష్మీదేవి తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీ యువకులకు ప్రత్యేక పథకం అమలు చేయ్యాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 02:

నిరుద్యోగులైన మైనార్టీ యువతకు లబ్ధి చేకూరే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించాలని ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి. ఎస్ ఎం డి యూనుస్ డిమాండ్ చేశారు శుక్రవారం విడుదల చేసిన ఒక పత్రిక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా యువతకు ఎటువంటి స్వయం ఉపాధి పథకాలు లేనందున ముస్లింలలో నిరుద్యోగం మరింత పెరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు జగన్మోహన్ రెడ్డి గారు అమలు చేస్తున్న నవరత్నాల వల్ల కొంత మేలు జరుగుతున్నప్పటికీ యువతకు ఎటువంటి మేలు జరగటం లేదని ఆయన అన్నారు గతంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగ్యులైన యువతకు బ్యాంకు లింకేజీ పథకాలు అమలు చేయడంతో పాటు మైనార్టీలలో ఉన్న డ్రైవర్లకు ఆటోలు కార్లు కూడా బ్యాంకుల ద్వారా మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ వారు అందించే వారని కానీ గత ఐదు సంవత్సరాలుగా మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ పూర్తిగా నిర్వీర్యం అయిపోయిందని ఒక పథకం కూడా కార్పొరేషన్ ద్వారా అమలు చేయటం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు రానున్న ఎన్నికల అనంతరం ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన మైనార్టీ యువత కోసం ప్రత్యేకమైన పథకాలను రూపొందించాలని ఆయన కోరారు. ఈ పథకాలన్నీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా అమలు జరిగే విధంగా చూడాలని ఆయన డిమాండ్ చేశారు నిరుద్యోగులైన యువతకు ఐదు లక్షల వరకు వడ్డీ లేని రుణాలను కార్పొరేషన్ ద్వారా అందించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. కేవలం నవరత్నాల ద్వారా మాత్రమే అభివృద్ధి సాధ్యం అని అనుకుంటే పొరపాటు అని 20,000 లతో పెద్ద వ్యాపారాలు చేసుకోవడానికి అవకాశం లేదని కేవలం చిన్న చిన్న వ్యాపారాలు చేసుకోవడానికి అవకాశం ఉంది తప్ప యువకులు తమ కాళ్ళ మీద నిలబడే విధంగా వ్యాపారాలు చేసుకునే అవకాశం లేదని జగన్మోహన్ రెడ్డి ఈ అంశాన్ని పరిశీలించాలని అదేవిధంగా చంద్రబాబు గారు జగన్మోహన్ రెడ్డి తమ ఎన్నికల మేనిఫెస్టోలో ముస్లిం యువతకు లబ్ధి చేకూరే విధంగా పథకాలను ప్రవేశపెడతామని ప్రకటించాలని ఆయన కోరారు



# నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో 'పోలీస్ సంక్షేమ దివస్"ను నిర్వహించిన జిల్లా ఎస్పీ.

**-జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి**

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 02:

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర డిజిపి కె .వి.రాజేంద్రనాథ్ రెడ్డి ఆదేశాలమేరకు 'పోలీస్ సంక్షేమ దివస్" (గ్రీవెన్స్ డే)" శుక్రవారం నాడు పోలీసు సిబ్బంది యొక్క శాఖాపరమైన సమస్యల సంక్షేమ దివాసును నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి నంద్యాల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించినారు. జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లు మరియు విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బంది, హెూమ్ గార్డ్స్ వారి యొక్క సమస్యల గురించి ఎస్పీకి తెలియచేసినారు. జిల్లా ఎస్పీ సిబ్బంది నుండి వినతులను స్వయంగా స్వీకరించి, వారి సమస్యలను సమగ్రంగా అడిగి తెలిసికొని వాటిపై సత్వరమే తగు పరిష్కార చర్యలు తీసుకుంటామని పోలీస్ సిబ్బందికి భరోసా కల్పించారు.ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కారించాలని సంబంధిత పోలీస్ ప్రధాన కార్యాలయం అధికారులను ఎస్పీ ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో నిమగ్నమైన సిబ్బంది యొక్క సంక్షేమానికి పెద్ద పీఠ వేస్తూ పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమం ద్వారా సిబ్బంది సమస్యలపై సత్వర చర్యలు తీసుకోని పరిష్కరిస్తున్నారు.విధుల్లో సిబ్బంది ఇబ్బంది పడకుండా వారి సమస్యల తొలగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చెయ్యుటమే లక్ష్యమని తెలియ చేసినారు.ఈ కార్యాక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు స్పెషల్ బ్రాంచ్ ఇన్స్టెక్టర్ ఎస్.సూర్యమౌళి ,సీసీ నాగరాజు పాల్గొన్నారు.



## జాతి మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేసిన

# తండ్రి కొడుకుల పై చర్యలు తీసుకోవాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 02:
డిసెంబర్ 30వ తేదీ నంద్యాల పట్టణంలో జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్ర లో మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి ఆయన తనయుడు ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి నంద్యాల పట్టణ ప్రజలను ఉద్దేశించి బహిరంగ సభలో జాతి మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడిన వ్యాఖ్యలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని నంద్యాల మండల జడ్పిటిసి గోపవరం గోకుల కృష్ణారెడ్డి నంద్యాల పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నంద్యాల మండలం జెడ్పిటిసి గోపవరం గోకుల కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. నంద్యాల మండలం వైయస్సార్సీపి (యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ) తరుపున జెడ్ పి టి సి సభ్యునిగా ఉన్నాను. 30వ తేదిన శనివారం రోజున సాయంకాలం సుమారు 5:00 గంటల సమయం నందు నంద్యాల 1వ పట్టణము గాంధీ చౌక్ శ్రీ మహాత్మా గాంధీజి విగ్రహం దగ్గర నిర్వహించిన సామాజిక, సాధికారత బస్సు యాత్ర మీటింగ్ నందు స్టేజి మీద నంద్యాల మాజీ మంత్రి సింగారెడ్డి చంద్ర మోహన్ రెడ్డి అలియాస్ శిల్ప చంద్ర మోహన్ రెడ్డి తానూ ఫాక్యనిస్టును అని ఆట మొదలు అయినది అని ఆ ఆట కబాడీ కాదు, ఖోకోకాదు, క్రికెట్ కాదు, అని అది పాకిస్తాన్, ఇండియా అని లేకుంటే ఏదైనా కావచ్చు అని బహిరంగ సభ లో ముస్లిం మైనారిటీల మనోభావాలు దెబ్బ తీసే విధంగా మాట్లాడి రేచ్చగొట్టి మతకల్లోలాలు సృష్టించి నంద్యాల ప్రాంతం లో శాంతియుత వాతావరం లేకుండా చేసి స్వార్ధంతో రాజకీయంగా లబ్ది పొందాలనే దురుద్దేశంతో భయబ్రాంతులకు గురి చేసేవిదంగా మాట్లాడినారు. ఆరోజు సభకు ఎంతో మంది ముస్లిం మైనారిటీమహిళలు, పురుషులు హాజరు అయినారు. అదేవిధంగా ప్రస్తుతం నంద్యాల ఎమ్మెల్యే సింగారెడ్డి రవిచంద్ర కిశోర్ రెడ్డి అలియాస్ శిల్ప రవిచంద్ర కిశోర్ రెడ్డి తనను నంద్యాల ను విడిపించే సత్తాగాని, ఎవడైనా పుట్టిన మగాడు గాని నంద్యాల లో ఉన్నాడా అని వారిని నంద్యాల లో విడిపించే మగాడు ఇంకా ఈ నంద్యాల లో ఎవ్వడు లేడు అని అదే భహిరంగ సభలో నంద్యాల మగజాతి మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడి రెచ్చ గొట్టి శాంతియుత వాతవారం లేకుండా చేసి స్వార్ధం తో రాజకీయ లబ్దిపొందాలని దురుద్దేశాముతో మాట్లాడినారు. ఆ రోజు సభకు ఎంతో మంది మగ వారు నేను కూడా హాజరు అయినాను. వారు




ఇరువురి మాట్లాడిన మాటలు విని చాలా మంది ముస్లిం మైనారిటీలు మరియు మగజాతి వారు మరియు నేను మనస్తాపానికి గురి అయినాము. నంద్యాలలో ఒక మతాన్ని ఒక జాతిని ఉద్దేశించి భహిరంగ సభ యందు రెచ్చగొట్టేవిధంగా మాట్లాడి వారి మనోభావలను దెబ్బతీసేవిధంగా మాట్లాడిన పై ఇరువురి పై తగిన విచారణ జరిపి చట్ట రిత్యా చర్య తీసుకొని నంద్యాలలో భవిష్యత్తు లో ఇటువంటి పరిణామాలు జరగకుండా మరియు శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా ఒక అధికార ప్రజా ప్రతినిదిగా పోలీస్ స్టేషన్ కు వచ్చి జరిగిన విషయాలు తెలిపి వివరించి మాకు న్యాయం చెయ్యవలసినదిగా కోరుతూ జడ్పిటిసి గోపవరం గోకుల కృష్ణారెడ్డి పిర్యాదు చేశారు.

## జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాల మంజూరు కొరకు వచ్చిన దరఖాస్తులను త్వరగా వెరిఫై చేయండి

### జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన రావు...

కర్నూల్ ఫిబ్రవరి..2
కర్నూల్: జిల్లాలోని జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాల మంజూరు కొరకు వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన వెరిఫై చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన రావు తహశీల్దార్ల ను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు సంబంధించిన దరఖాస్తుల వెరిఫికేషన్ అంశంపై డిఆర్వో తహసిల్దార్లతో సమీక్షించారు.
ఈ సందర్భంగా డిఆర్వో మాట్లాడుతూ జి.ఓ.ఎం.ఎస్ నెంబర్ 535 లో ఉన్న అన్ని నిబంధనల ప్రకారం దరఖాస్తులను వెరిఫై చేయాలన్నారు..సమాచార శాఖ నుండి 368 దరఖాస్తులు వచ్చాయని, దరఖాస్తులతో పాటు అందుకు సంబంధించిన జాబితాను ఆయా మండలాలకు పంపడం జరిగిందని, ఆ మేరకు వెరిఫికేషన్ చేసి నివేదికను పంపాలని డి ఆర్ వో తహసీల్దార్లను ఆదేశించారు.సమావేశంలో ఆర్ డి ఓ హరిప్రసాద్ సమాచార శాఖ ఉపసంచాలకులు జయమ్మ, ఈ సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు, తహసీల్దార్లు రమేష్, విజయశ్రీ, శివ రాం, జయన్న తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులను బెదిరిస్తే ఊరుకునేది లేదు

### - ఆళ్ళగడ్డ ఎమ్మెల్యే గంగులబిజెంద్ర (నాని) పై ఫైర్ అయిన మాజీ మంత్రి అఖిల ప్రియ

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 02:
గత మూడు రోజుల క్రితం ఆళ్ళగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజెంద్ర రెడ్డి (నాని) ఆళ్లగడ్డలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఒక పత్రిక విలేఖరిపై కనీస మర్యాద ఇవ్వకపోగా, పైగా దారుణంగా తిట్టడం ఏమిటని మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ విరుచుకుపడ్డారు. ఒక పత్రిక లో వచ్చిన ఆర్టికల్ పై స్పందించిన భూమా అఖిల ప్రియ నంద్యాలలోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ తనపై సాక్షిలో ఎన్ని ఆర్టికల్స్ వచ్చినా హుందాగా వ్యవహరించానని, రిపోర్టర్లను వాడు వీడు అని బూతులు తిట్టడం ఏం సంస్కృతి అని దుయ్యబట్టారు. ఆళ్లగడ్డలో రేప్ రేపటి జరిగిన ఆ కుటుంబాన్ని పరామర్శించడానికి సమయం లేదా అని నిలదీశారు. ఈ అరాచకాలకు తట్టుకోలేక ఎంతోమంది సిఐ,ఎస్ఐలు బదిలీలు చేయించుకున్నారని, తిరుమల లెటర్లపై కూడా మీ పీఏ వ్యాపారం చేసుకుంటున్నాడని, 5 నుండి 20వేల రూపాయలు మామూళ్లు వసూలు చేస్తున్నాడని ఆరోపించారు. ఇందులో కూడా మీకేమైనా వాటా ఉందా అని ప్రశ్నించారు. చింతకొమ్మదిన్నె, గుబగుండం గ్రామాలలో సుమారు 80 ఎకరాలు భూమిని కబ్జా చేశారని, మీ కబ్జాలు మీ బినామీ పేర్లతో సహా నిరూపిస్తానని సవాల్ విసిరారు. రుద్రవరం స్టేషన్లో సిఐ, ఎస్ఐలను అడ్డుపెట్టుకుని మీ కార్యకర్తలను వేలాడదీసి కొట్టడం నిజం కాదా అని నిలదీశారు. ప్రజలు ఇబ్బంది పడుతున్నప్పుడు పెట్టని ప్రెస్ మీట్ ఒక పేపర్లో ఆర్టికల్ కోసం ప్రెస్ మీట్ పెట్టాడని, మీ కౌన్సిలర్ రేషన్ బియ్యం తరలిస్తూ పట్టుబడటం జరిగిందని, సాక్షాత్తు మా సోదరుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి పట్టుకోవడం నిజం కాదా అని ప్రశ్నించారు. పట్టుకోవడంతో జగత్ పైనే ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. ఆళ్లగడ్డ మున్సిపల్ చైర్మన్ సంతకం మీరు ఎందుకు ఫోర్జరీ చేశారని, చైర్మన్ రామలింగారెడ్డి మీ మాట వినడం లేదని, సాక్షాత్తు ఆ పెద్దమనిషి, ఒక మునిసిపల్ చైర్మన్ సంతకాన్నే ఫోర్జరి చేసి మీ పనులు జరుపుకుంటున్న ఘనచరిత్ర మీదని ఆమె దుయ్యబట్టారు. సబ్ స్టేషన్ పోస్టులు 10 లక్షలకు, ఆరు లక్షలకు మీరు అమ్ముకున్నారని, ఇరగుడిదిన్నె కాంట్రాక్టర్ మీకు ఇల్లు కట్టించి ఇచ్చారని, టిడ్కో కాంట్రాక్టర్ ని పిలిపించుకొని మీ ఆఫీస్




కట్టించుకున్నారని ఆమె ఆరోపించారు. పత్రికలో వచ్చిన ఆర్టికల్ ఫ్యాక్షన్ గడ్డ పై అవినీతి అంటే గంగుల నానీ అంత అవేశంగా ప్రెస్ మీట్ పెట్టడం జరిగిందని, పేరు కూడా ప్రస్తావించలేదని, బుడంకాయల దొంగ అంటే భుజాలు తరుముకున్నట్లు ఎమ్మెల్యే ఎమ్మెల్యే ప్రెస్ మీట్ ఇవ్వడంతో ఆ ఆర్టికల్ ఆయనకే అని నిరూపితమైందని భూమా అఖిలప్రియ విమర్శించారు. విలేకర్లను బెదిరిస్తే ఊరుకునేది లేదని, ఆళ్గగడ్డ పరువు తియ్యకండని ఆమె వారికి హితవు పలికారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబాన్ని పరామర్శించిన విరుపాక్షి అన్న సోదరుడు వెంకటేష్ అన్న



ఆస్పరి మండలం
ఆలూరు నియోజక వర్గం ఆస్పరి మండలం హలిగెర గ్రామము లో అగ్నిప్రమాద బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఆలూరు నియోజక వర్గ వైసీపీ ఇంఛార్జి విరుపాక్షి అన్న సోదరుడు వెంకటేష్ అన్నగారు.గత రెండు రోజుల క్రితం హాలిగెర గ్రామం లో నివాసం ఉంటున్న హరిజన ఈరన్న సొంతగా దుకాణం పెట్టుకొని జీవనం సాగిస్తున్నారు అనుకోకుండా షార్ట్ సర్క్యూట్ కారణంగా దుకాణం మొత్తం కాలిపోవడంతో బారి నష్టం జరిగింది విషయం తెలుసుకున్న ఆలూరు వైసీపీ ఇంఛార్జి శ్రీ బి విరుపాక్షి అన్న గారు విచారం వ్యక్తం చేశారు తనవంతు తక్షణ సహాయం గా 10000 రూపాయలు ఆర్థిక సహాయం తన సోదరుడు వెంకటేష్ అన్న గారు అందించడం జరిగింది.జరిగిన నష్టాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతామని తెలియజేయడం జరిగింది.. వెంకటేష్ అన్న గారితో పాటు బినిగేరి సర్పంచ్ వెంకటేష్, తలారి వెంకటేష్ , ఆస్పరి ప్రకాష్ , హలిగేర మాజీ సర్పంచ్ యువరాజు, ప్రస్తుత ఉప సర్పంచ్ ఆంజనేయులు, హాలిగేర వైసీపీ నాయకుడునాగేంద్ర మరియు ఈ కార్యక్రమం లో ఆస్పరి మండల నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు....

# నంద్యాల జిల్లా కలెక్టర్గా డా" కే. శ్రీనివాసులు నియామకం.
















ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 02:
నంద్యాల జిల్లా కలెక్టర్ డా కే. శ్రీనివాసులు ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా వేదమంత్రాల మధ్య జిల్లా కలెక్టర్ పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఛాంబర్ లో పలువురు జిల్లా అధికారులు అభినందించారు.